# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 8 - జూలై - 2025 : పేజీలు 8


# ప్రజల అభీష్టమే మా పాలన

**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్**



**పామిడి, జూలై 07 మనంన్యూస్ :** ప్రజల అభీష్టం మేరకే తెలుగుదేశం పార్టీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం పామిడి నగర పంచాయతీలో సూపరీపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాల్గొన్న

మిగతా 2లో

# మాట ఇచ్చాం...6 నెలల్లో నెరవేర్చాం



**అనంతపురం, జూలై 07 మనంన్యూస్ ప్రతినిధి :** ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు ఈ ఏడాది జనవరి 1న పనులు మొదలుపెట్టి 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తూ 6 నెలల్లో తాగునీటి పథకం పనులను పూర్తి చేశామన్నారు. ఉరవకొండ పట్టణ తాగునీటి సమస్యకు నేడు పరిష్కారం లభించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురయిన ఉరవకొండ పట్టణ తాగునీటి వ్యవస్థను

మిగతా 2లో

- ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా
- ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్



తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గత ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని, నేడు మాట నిలుపుకున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు.ఉరవకొండలోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించారు.జల్ జీవన్ మిషన్ కింద 22 కోట్ల రూపాయలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా 16.35 కోట్ల రూపాయల నిధులతో కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు నిర్మించిన తాగునీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు.

## గుంతకల్లులో పెద్ద ఎత్తున

# 'మెటాఫోర్స్' మోసాలు

- ✦ రైల్వే ఉద్యోగులే వంచకులు
- ✦ వందల సంఖ్యలో మోసపోయిన బాధితులు
- ✦ పంచాయతీ చేసినట్లు ఒప్పుకున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి శ్రీనివాసరాజు
- ✦ పేర్లు బయటపెట్టడానికి నిరాకరణ




**అనంతపురం జులై 7 మనం న్యూస్ :** ఆన్లైన్లో పెట్టుబడి పేరిట వసూలు చేసిన డబ్బులను ఆన్లైన్లో పెట్టకుండా వీరు దోచుకున్నారు. కొంతమందికి సంబంధించిన డబ్బులు ఆన్లైన్లో పెట్టుబడి పెట్టిన కట్టిన వ్యక్తులకు భరోసా లేదు. సరైన సమాచారం కూడా ఇవ్వరు. నిన్ను తీసిన వారిని హెచ్చీ కాయిన్స్లోపెట్టుబడిపెట్టామని మభ్యపెడుతారు. అనంతపురంలో జరిగిన మోసం వెలుగులోకి రావడంతో గుంతకల్ నుంచి బాధితులు పోలీసు ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. రైల్వే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ ఉద్యోగులు ఈ బాలా నాయక్ బృందం బారిన పడి పెద్ద మొత్తంలో నష్టపోయారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

మిగతా 2లో

*మెటాఫోర్స్ పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్న వంచకులు ఒక్కొక్కరిగా బయటపడుతున్నారు. అనంతపురం తో పాటు గుంతకల్లు, పరిసర గ్రామాల్లో కొంతమంది రైల్వే ఉద్యోగులు మెటా ఫోర్స్ పేరుతో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గుంతకల్లులో రైల్వే బుకింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న బాలా నాయక్ అతని బృందం పెద్ద ఎత్తున మెటా ఫోర్స్ చెప్పి ప్రజలను దోచుకుంటుంది. ఈ ముఠా కసాపురం రోడ్డులో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అందులో మోటివేషన్ క్లాసెస్ పేరుతో నిరుద్యోగులను ఆకర్షిస్తుంది. బాలా నాయక్ తో పాటు రైల్వే ఉద్యోగులు వసంత కుమార్, ఐర్రిస్వామి మెటా ఫోర్స్ పేరుతో గుంతకల్లు తోపాటు పరిసర గ్రామాల వేల మందిని మెటా ఫోర్స్ పేరుతో మోసగించి దోచుకున్నారు. వీరితోపాటు సురేష్, శ్రీధర్ కూడా పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు.*

# పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

- జిల్లా ఎస్పీ వి.రత్న
- జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"కు 55 ,పిటీషన్లు



**పుట్టపర్తి జూలై 7 మనంన్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం )

మిగతా 2లో



# ఫిర్యాదుదారుని సంతృప్తి మేరకు పరిష్కారానికి కృషి చేయండి



- పామిడిలో నిర్వహించిన పిజిఆర్ఎస్కు 567 అర్జీలు
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా, అర్థవంతంగా అర్జీదారుల సంతృప్తి మేరకు, రీ ఓపెన్కి తావు లేకుండా నాణ్యతగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**పామిడి, జూలై 07 మనంన్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నందు వచ్చే అర్జీలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తనిస్తోందని, సదరు అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా, అర్థవంతంగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని ఎలాంటి అలసత్వం ఉండరాదని, బియాండ్ ఎస్ఎల్ఎకి వెళ్లరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.గుంతకల్ నియోజకవర్గ పరిధిలోని పామిడి మండలకేంద్రంలోని జగన్నాథ పద్మావతి ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురము పార్లమెంట్ సభ్యులుఅంబికాలక్ష్మినారాయణ పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్తో పాటు ప్రజల నుండి జెసి శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్కలెక్టర్సచిన్ రహార్ , డిఆర్ఓ మలోలా, ఎస్డీసీ లు మల్లికార్జున, తిప్పె నాయక్ ,ఆనంద్, రామ కృష్ణా రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, జేడి వ్యవసాయ శాఖ ఉమా మహేశ్వరమ్మ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు పీజీఆర్ఎస్నందు 567 అర్జీలు వచ్చాయని తెలిపారు. పిజిఆర్ఎస్లో వచ్చే ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతగా,

మిగతా 2లో



## పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలోజిల్లాఎస్పీతో పాటు, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ , లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుదారుని సంతృప్తి మేరకు పరిష్కారానికి కృషి చేయండి

వాటిని అర్ధవంతంగాఅర్జీదారునిసంతృప్తిమేరకు పరిష్కరిం చాలని రీ ఓపెన్‌కి తావివ్వరాదని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా గడువులోపు పరిష్కరించాలని సూచించారు. వచ్చిన పలు అర్జీల వివరాలను ఎక్సెల్ షీట్‌లో పంపాలని సంబంధితఅధికారు లకు సూచించారు. సచివాలయ సిబ్బందికి సంబంధించి ఇంకనుపెండింగ్ఆర్డర్లుఉంటేసత్వరమేపంపాలనిఆదేశించారు. ఈ కార్యక్రమం లోపామిడితాసిల్దార్‌షర్మిల,ఎంపీడీవోతేజోష్న,కార్మిక సంక్షేమ బోర్డు అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ డీఎస్పీ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ తహ శీల్దార్లు అర్జీ దారులుపాల్గొన్నారు.

## ఘనంగా చింతమాని కుమార్ జన్మదిన వేడుకలు



**అనంతపురం, జులై 7 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువ నాయ కులు పసులూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కుమారుడు చింతమాని కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహకార్యదర్శికాటప్పగారిరామలింగారెడ్డియువనాయకులు కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని వారు కుమార్‌కి సూచించారు. దొడ్డి ఈశ్వరయ్య, కాటమయ్య, చెన్నమయ్య, మహేష్ పాల్గొన్నారు.

## దురాక్రమణ గురౌతున్నచెరువును కాపాడండి

### డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి



**శెట్టూరు జులై 07 మనంన్యూస్ :** అక్రమార్కుల చేతిలోనుండి చెరువుకు చెందిన భూమిని కాపాడండి అని ఆగ్రామనికి చెందిన ఎంపీటీసీ జియల్. నింగప్ప డిడి.మూర్తి, సుబ్బరాయుడులు డిప్యూటీ తహసిల్దార్ అనీల్ కుమార్ రెడ్డికిసోమవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని ములకలేడు గ్రామంలో దాదాపుగాఆయకట్టకు చెందిన876ఎకరాలువిస్తీర్ణం ఉన్నది అందులో సుమారుగా ముచ్చర్లపల్లి కిచెందిన రైతులు200ఎకరాలకు పైగా చెరువుకు చెందిన భూమిని అక్రమించుకొన్నారని గతంలో 2024డిసెంబర్ మాసంలోఈవిషయంపైమండలరెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసాముకానీ ఎంతమాత్రముచర్యలు తీసుకోలేదుకనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి దురాక్రమణకు గురౌతున్నచెరువును కాపాడాలని గ్రామస్థులు కోరారు..

# మాట ఇచ్చాం.. 6 నెలల్లో నెరవేర్చాం



గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఓ సారి నీళ్లు ఇచ్చే విధానం చూసామని, గత ఐదేళ్లలో ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేక పోయారన్నారు. పీఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు గతంలోనే పైపులైను వేస్తే, ఉదిరిపికొండ నుంచి దాదాపు 17 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉరవకొండ సంపులోకి తాము నీళ్లు తీసుకు వచ్చామన్నారు. ఇక్కడి నుంచి పట్టణానికి నీటి సరఫరా చేస్తామ న్నారు. ఉరవకొండలో ఎక్కడ చూసిన గతంలో తాను చేసిన పనులే కనిపిస్తున్నాయన్నారు. గతంలో ఉరవకొండలో మూడవ ట్యాంకు నిర్మిం చిందికూడా తామేనన్నారు. పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేయడం రాష్ట్రంలోనే ఒక రికార్డుయని అన్నారు. పూర్తి స్థాయిలో నీళ్లు రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. గతంలో తాము సిద్ధం చేసి ప్రణాళిక వేసిన పనులు కూడా ఐదేళ్ల కాలంలో వైసిపి వారు చేపట్టలేదన్నారు. ఉరవకొండ ప్రజలు పనిచేసే వారికి పట్టం కట్టారన్నారు. ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో పరిశుభ్రతపై దృష్టి పెడతా మన్నారు. తర్వాత ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తాను ఎప్పుడు ఉరవకొండ అభివృద్ధికి సేవ కుడిగా, మొదటి కూలీగా పని చేస్తానన్నారు. ఉరవకొండపట్టణంలో అన్నా క్యాం టీన్ ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉరవకొండలో ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్నారు. ప్రజల ఆశీస్సులు ఉంటే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డిఈ సప్రిన్, ఏఈలు ఐజయ్య, దివ్య, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపీడీవో రామిప్రసాద్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అభీష్టమే మా పాలన

మొదటిపేజీ తరువాయి...

సందర్భంగాఆయనప్రజలతోమాట్లాడారు. అనంత పురంపార్లమెంట్‌సభ్యులుఅంబిక లక్ష్మీనారా యణ, జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడి యాదవ్, గుంతకల్ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. పామిడి మండల కేంద్రం లో ఇంటింటికి టిడిపి పార్టీ సుపరిపాలన లో తొలిఅడుగుకార్యక్రమంలోప్రతి ఇంటికిప్రభుత్వ సంక్షేమ ఫలాలుఅందు తున్నటు వంటిలబ్ధిదా రులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారా యణ అడిగి తెలుసుకు న్నారు. తల్లికి వందనం, వివిధ రకాలపెన్షన్, నిరు ద్యోగులకుఉపాధిఅవకాశాలు,చిన్న వ్యాపారస్తులకు సబ్సిడీలు, దీపం పథకం, సూర్యఘర్ పథకం అమలు మొదలైన అనేక అంశాలను ప్రజలు వద్దకే వెళ్లి ఏ విధంగా అందు తున్నాయి. ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయటలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, ఇలా అనేక అంశాలను ప్రజలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. సింగనమల నియోజక వర్గం టిడిపిద్విసభ్య కమిటీ నాయకులు ఇల్లూరు రామాంజనేయులు,గుంతకల్లుఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ , ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు , జింకల సంజీవ్ కుమార్ , భాషా , ఓబ్లేసు ఆచారి, ప్రభాకర్,మారినసుంకిరెడ్డి పాల్గొన్నారు.

## గుంతకల్లులో పెద్ద ఎత్తున 'మెటాఫోర్స్' మోసాలు

పంచాయతీ చేసి కొంతమందికి డబ్బులు తిరిగి ఇప్పించారు అనే విషయం తెలియడంతో ఆ పార్టీ జిల్లా ఇన్చార్జిశ్రీనివాసరాజును మనం ఫోన్లో సంప్రదించింది. పంచాయతీ చేసి ఎవరెవరికి ఎవరి చేత డబ్బులు కట్టించారని మనం శ్రీనివాసరాజును వివరణ కోరగా ఇటువంటి విషయాలు ఫోన్లో చెప్పలేనని శ్రీనివాసరాజు ఫోన్ కట్ చేశారు. మనం తిరిగి శ్రీనివాసరాజు కు ఫోన్ చేయగా పంచాయతీ చేశానని ఒప్పుకున్నారు. అయితే పేర్లు చెప్పడానికి నిరాకరించాడు.

## నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు విజయవంతం చేయండి

### వైకాపా శ్రేణులకు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ పిలుపు



**అగళి,జులై 07 మనం న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 78వ జయంతి వేడుకలను మంగళవారం ఉదయం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్‌వైకాపాశ్రేణులకు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేయడం జరుగుతుందన్నారు. కావున మండ లంలోని వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీలు సర్పంచులు,మాజీ సర్పం చులు వార్డ్ మెంబర్లు మాజీ డీలర్లు, మాజీ వాలంటీర్లు,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అనుబంధ సంఘాల కమిటీ నాయకులు, నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

### ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం

**కూడేరు జూలై 7 (మనం న్యూస్)** : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం. స్థానిక మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలోని కలగళ్ల రోడ్డు యందు సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక 31వ సంవత్సరం దినోత్సవం భారీకేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిఅనంతపురం జిల్లా ఇంచార్జ్ చిన్నసుబ్బారావుమాదిగ సూచనమేరకు ఎంఆర్‌పిఎస్ మండల గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య మాదిగ,నూతన మండల అధ్యక్షులు జెర్రిపో తుల విజయకుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు హరి శంకర్, మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాదిగ, అధికార ప్రతినిధి మురళీకృష్ణ మాదిగ,నూతన కమిటీసభ్యుల ఆధ్వర్యంల31 వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీఅవార్డుగ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కూడేరుమండలం ఇన్చార్జిఎంపీ పుల్లయ్య మాదిగ, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగల లలితమ్మ ముఖ్యఅతిథిగాహాజరై ఎం.ఆర్.పి.ఎస్ దండోరా జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి స్వీట్ పంచుకోవడం జరిగింది, అలాగే ఆర్ డి టి సెంటర్ యందు వికలాంగుల అనాది పిల్లలకు



బ్రెడ్లు పండ్లు పంపిణీచేశారు.. ఈకార్యక్రమంకూడేరుమండలంమొదటితరం ఉద్యమనాయకులుఎం రాజు మాదిగ, సూర్యనారా యణ మాదిగ, లక్ష్మన్నమా దిగ,రామచంద్రాపురంలింగన్న లక్ష్మీనారాయణ ,రమణ, కమ్మూరు వన్నూరప్ప, విహెచ్పిఎస్,ముత్యాలు, కలగళ్ల కిరణ్, నరసింహ, ఆంజనేయులు, అంతరంగం నరసింహ, ముద్దులాపురం సత్యమయ్య.నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు పవన్ కళ్యాణ్,నాగరాజు బాబు,కార్యకర్తలు బీరు మండల వ్యాప్తంగా దళిత నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన పరిపాలన అధికారికి ఘనంగా సన్మానం

## భగవంతుడు మిమ్ములను నూరేళ్ళు ఆయుధారోగ్యాలతో చూడాలి – ఎంపీపీ పెద్దన్న, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున





**బెలుగుప్ప జూలై 7 మనంన్యూస్ :** జూన్ 30 న పదవి విరమణ పొందిన పరిపాలన అధికారి దామోదర్ కు నేడు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ పెద్దన్న అదే విధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దతిప్పయ్య మాజీ తెలుగుదేశం పార్టీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, బెలుగుప్ప మండల వైస్ ఎంపీపీ తగ్గుపర్తి పుష్పావతి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ దామోదర్ గత మూడు సంవత్సరాల నుండి వెలుగు మండలంలో పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహించారని అందరితోనూ ఎంతో సౌమ్యుడిగా ఉండేవారని ఆయన తెలిపారు. విధుల పట్ల ఎంతో అంకిత భావంతో పనిచేసే వారనిఆయనపేర్కొన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ దామోదర్ అంటే ఉద్యోగులందరికీ ఎంతో అభిమానమని అందరినీ కలుపుకొని వెళ్లే వారన్నారు. కానీ అతనిలో ఒక గుణం ఉందని అన్ని శాఖల ఉద్యోగులతో నవ్వుతూ మాట్లాడే ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఆవేశానికి లోన్ అయ్యేవారు కాదన్నారు. ఉద్యో గస్తులకు పదవి విరమణ అనేది సర్వసాధారణమని ఆయన తెలిపారు. అదే విధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ దామోదర్ తన 35 ఏళ్ల సర్వీస్‌లో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా విధులు నిర్వహించారని ఆయన అన్నారు. ప్రతిరోజు ఉద్యోగమేదైవంగాభావించివిధులు నిర్వహించారని ఇంకా 500 కు పైగా సెలవులు ఉన్నా కూడా అతను విధులకు హాజరయ్యారని ఆయన అన్నారు. ఎంతోమంది ఉద్యోగస్తులు సెలవులు ఉన్నాయంటే కచ్చితంగా సెలవులు పెట్టే వారిని కానీ దామోదర్ గారు మాత్రం సెలవులు ఉన్న విధులను నిర్వహించిన గొప్ప వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, కాలువపల్లి సర్పంచ్ పెద్దన్న, బెలుగుప్ప తాండ ఎంపీటీసీ గంగ్య నాయక్, పలువురు సచివాలయ సెక్రటరీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ 2025

**అనంతపురం, జూలై 07, మనంన్యూస్ :** స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ 2025 అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు గ్రీన్ ఇండియా మిషన్ ప్రారంభించడం గొప్ప అనుభూతిని కలిగిస్తోందని అన్నారు. మొక్కలు మానవాళికి ఎంత అవసరమో చాటి చెప్పే ఈ కార్యక్రమం విద్యార్థుల సమక్షంలో విద్యార్థుల చేత మొక్కలు నాటించడం



అనే విషయం చాలా ఉత్సాహాన్ని కలిగిస్తోందని అన్నారు. ప్రస్తుత రోజులలో పచ్చదనం అనే పదం రాయలసీమప్రాంతాలలోచాలాచోట్ల కనుమరుగైనదని ఈ గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా ఆ పచ్చదనాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు విద్యార్థులు, శ్రీ చైతన్య మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలియజేశారు. " నేటి మొక్కలే రేపటి వృక్షాలు" అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలియజేశారు. ప్రస్తుత రోజులలో మొక్కల పెంపకం చాలా ఆవశ్యకమని, అందువలనే పచ్చదనం విస్తరిస్తుందని తద్వారా వర్షాలు అధికంగా రావడానికి అవకాశం ఉందని, అప్పుడు మాత్రమే రాళ్ల సీమ పచ్చగా తయారవుతూ రతనాలసీమగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక మొక్కలు నాటి వాటి యొక్క సంరక్షణ బాధ్యత మేమే తీసుకుంటాము అని ప్రతిజ్ఞ చేశారు. ఆ చిన్నారులు చేసిన ప్రతిజ్ఞకు ఏజీఎం సుబ్బారెడ్డి ఎంతగానో సంతోషపడుతూ, ఇంతటి గొప్ప కార్యదీక్షతకు ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, డీన్ లు చిన్న కృష్ణారెడ్డి, భవిత, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, పీఈటీలురవిరాజ్,విజయ,ఏవో రామ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల టీడీపీ కన్వీనర్ పదవి కురవ మల్లన్నకు దక్కేనా?

## – అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తారా? – వెయ్యి కళ్ళతో మండల ప్రజలు, అభిమానులు ఎదురుచూస్తున్నారు

**బొమ్మనహాల్ జూలై 7 మనంన్యూస్ :** టీడీపీ సీనియర్ నాయకుడు, రాజకీయం గా,సామాజికంగా,సాంఘికంగా అనుభవం ఉన్న వ్యక్తి,మంచి మనిషి, అందరికి అందరివాడు,తన,మన బేధం లేని వ్యక్తి, పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేసే వ్యక్తి, మాట మీద నిలబడి సమాజం పట్ల గౌరవం గల వ్యక్తి , ఇతర సామాజిక వర్గాల్లో మంచి పేరు గల వ్యక్తి అజాతశత్రువు( శత్రుత్వ ఆలోచన లేని మనస్తత్వం కలిగి అందరూ అభిమానించేవ్యక్తి ధర్మరాజు బిరుదు), జనబలం కులబలం కలిగిన వ్యక్తి, పెద్ద చిన్న గౌరవం గల వ్యక్తి, నమ్ముకున్న పార్టీకి ప్రాణం ఇచ్చే వ్యక్తి ఆయన ఎవరో అనుకుంటున్నారా,బొమ్మనహాల్ మండలంలో టీడీపీ పార్టీలోను, బిసి అభ్యర్థి గా,కురుబ సామజిక ప్రజల్లో మంచి పేరు గల వ్యక్తి, అనుకున్న దాన్ని సాధించడంలోను మంచి పట్టు గల వ్యక్తిగా పేరుపొందిన వ్యక్తి ఆయనే కురుబ మల్లన్న. ఇతని విద్య పోస్ట్ గ్రాడ్యుయేట్,ఇతను మండలంలోని ఉంతకల్లు గ్రామ నివాసి.ఈయన గతంలో మండలంలోనిప్రభుత్వమండలవిద్యాధికారి కార్యాలయం( ఎంఆర్సి ) నందు కంప్యూటర్ డేటా ఆపరేటర్‌గా 18 సంవత్సరాలు పనిచేస్తూ, టిడిపి సానిభూతిపరుడుగా కొనసాగారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆనాటి స్థానిక ఎమ్మెల్యే ఇతను టిడిపి సానుభూతిపరుడని తెలవగానే ఆరు నెలలు



డిప్యూటేషన్ మీద అనంతపురానికి బదిలీ చేయించారు.తర్వాత ఆయనను సొంత మండలానికి సానుకూలంగా రప్పించి ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసి ముప్పతిప్పలు పెట్టి పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసులు బనాయించిఎఫ్ఐఆర్ నమోదు చేయించి ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించారని సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు చలించి ఆయన్ని ఓదార్చి నేనున్నా అండగా అంటూ భుజం తట్టి నిలబెట్టాడు. ఆనాటి నుండి ఆయన ఆదేశానుసారం ఆయన అడగజాడల్లో నడుస్తూ టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషించి మండల స్థాయిలో ప్రతి గ్రామంలోనూ అన్ని వర్గాల ప్రజల్లో సుపరిచితుడై పార్టీ గెలుపు కొరకు అందరిని కలుపుకుని తన సామాజిక ( కురువ కులస్తులు ) బీసీ వర్గాలు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారందరినీతనమనఅనేభేదంలేకుండా మండలంలో మంచి నాయకుడిగా పేరుపొందాడు.ఆనాడు పార్టీ గెలుపు కొరకు నియోజకవర్గ కురుబ కులస్తుల ఆత్మీయ సభ ను మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో తన ఆధ్వర్యంలో భారీగా నిర్వహించి విజయవంతం చేసిన వ్యక్తిగా ఆనాడే ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టిలో పడ్డాడు. ఇలాంటి వ్యక్తి మండలానికి కావాలనే ప్రజల్లో ఆనాటి నుండి మంచి నాయకుడిగా పేరుపొందిన వారిలో ఒకడయ్యాడు. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో వడదడుకులు, ఆఖరికి తన కుటుంబ పోషణ కోసం చిరు ఉద్యోగిగా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో టిడిపి సానుభూతిపరుడని విధుల నుండి తొలగించారు. అయినా తను పట్టు వదలకుండా టిడిపి పార్టీ గెలుపు కొరకు ఆనాడు తనవంతుగా ఎంతో కృషి చేశాడు. ఇలాంటి వ్యక్తి మండల కన్వీనర్‌గా ఉండాలనే మండలంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు ఎదురు చూస్తున్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు,పార్టీ ముఖ్య నేతలు, పెద్దలు,ఎప్పుడు అధికారికంగా ప్రకటిస్తారా అనే ఆశాభావంతో వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి వేడుకలు



**హిందూపురం జులై 07 (మనం న్యూస్) :** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల పరిధిలోని కల్లూరు నాయనపల్లి గ్రామాల మధ్యలో వెలసిన శ్రీ కపిలేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆశేష జన సందోహం నడుమ వేదమంత్రాలతో శ్రీ కపిలేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు, సాయంత్రం వేళలో ఎంతో భక్తి శ్రద్ధలతో కొంతమంది యువకులు ఎడ్లబండ్లకు రంగురంగుల వస్త్రాలతో అలంకరించి పారాడు బండ్లు ప్రదర్శన గావించారు, గ్రామాల నుండి పారాడు బండ్లను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ఆలయ ప్రదర్శన గావించి బెల్లం, వేరుశనగ కాయలు పంపిణీ చేశారు, కల్లూరు నాయన పల్లి గ్రామస్తులు కపిలేశ్వర స్వామిని ఇలువేల్పుగా కొలుస్తుంటారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని స్వామి వారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు, దాతల సహకారంతో స్వామి వారికి అలంకరణ, భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మేజర్ పంచాయతీ కార్యదర్శిగా అసిస్టెంట్ కలెక్టర్ బాధ్యతలు

## ఘన స్వాగతం పలికిన స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య



**కణేకల్ జూలై 7 మనం న్యూస్ :** పట్టణంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఆ కార్యాలయ పంచాయతీ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ విజయసింహా రెడ్డి, పంచాయితీ సర్పంచ్ పుష్ప గుచ్చం అందజేసి సాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మేజర్ పంచాయతీ కార్యాలయంలో 14 రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టినట్టు తహసీల్దార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్. ప్రసాద్, గ్రామ రెవిన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్రప్ప, కార్యాలయ సిబ్బంది,4 సచివాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎంపీ

**పామిడి, జూలై 07 మనంన్యూస్ :** శ్రీ విఠల పాండురంగ స్వామి పూజ, బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ , రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ వెంకట శివుడు యాదవ్, గుంతకల్ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు ఆలయఈవోకృష్ణయ్య,నాగభూషణరావు అధ్యక్షులు, శ్రీనివాసరావు కార్యదర్శి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈరోజు పామిడి నగర పంచాయతీలో శ్రీరంగ సుబే ఫిర్క భగవాన్ దాస్ విరోబా దేవాలయం ఎంపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి దర్శనం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ మాసంలో శ్రీ విఠల పాండురంగ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. భవసార క్షత్రియ సమాజ్ సంఘం వారందరూ కలసిపూజాకార్యక్రమాలను చాలా చక్కగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు.



## మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



**అనంతపురం, జూలై 07, మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి, ఆర్ఎంవో డాక్టర్. జి.హేమలత సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటరీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మహాలక్ష్మి టెక్స్టైల్స్ వారి అమ్మగారైన కీర్తిశేషులు నెనుభాయ్ త్రిలోక్ చంద్ మరణించి సోమవారానికి నెలరోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ఆమె జ్ఞాపకార్థంమహిళాశానిటరీ వర్కర్స్‌కి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. మన మధ్య లేని వ్యక్తి జ్ఞాపకార్థం ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేపడితే ఆ వ్యక్తి యొక్క మనసు సంతోష పడుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ మహిళా శానిటరీ వర్కర్స్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి వారి సేవలు గుర్తించి వీలున్న ప్రతి ఒక్కరూ వారికి ఏదో ఒక రూపంలో సహాయం అందించాలన్నారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో 25 మంది మహిళా శానిటరీ వర్కర్స్ కు పసుపు కుంకుమ చీరలు అందించడం ఆనందంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు అవసరంలోనూ, ఆపదలోనూ ఉన్న వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవి,నాగరాజు, రాము, సరస్వతి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు పేరెంట్స్ మీటింగ్‌కి ఆహ్వానం



**పెనుకొండ జులై 7 మనంన్యూస్** : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 10వ తేదీన జరిగే పేరెంట్స్ మీటింగ్ కు పట్టణంలోని ప్రముఖులకు మరియు కళాశాలకు దాతలుగా ఉన్న వ్యక్తులను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన ఆహ్వాన పత్రికలను అందజేశారు. కళాశాలకు గతంలో ఎన్నో సహాయ సహకారాలు అందించారని కళాశాల ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తున్నందున పేరెంట్స్ మీటింగ్‌కు విచ్చేసి మీ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా పట్టణంలోని శివసాయి ట్రస్ట్ చైర్మన్ శిల్పాను ప్రిన్సిపాల్ సుదర్శన్ కోరారు.అనేకమంది దాతలను పెద్దలను ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ప్రిన్సిపాల్ తో పాటుగా లెక్చరర్స్ బషీర్ అహ్మద్, నరసింహమూర్తి, ఉమా శంకర్, శివన్న, మౌలాలి, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె జులై 7 మనంన్యూస్ :** నార్పల గ్రామంలో నివాసం భాస్కర్ ప్రమాదవశాత్తు హాస్పిటల్లో వెళ్లి పరామర్శించి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగుకేశవరెడ్డి10,000రూపాయలఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వారి కుటుంబాల్లో ఒకటిగాఉండివారిబాధలోనేనుతొడగాఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి బిజెపిశింగనమల నియోజకవర్గం కన్వీనర్ రవిరాజ్, రాప్తాడు మండల టిడిపి ఎస్సీసెల్అధ్యక్షులుపాలచర్లముత్యాలు,బిజెపిఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కనంపల్లి గోపాల్, ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి వడియం పేట విశ్వనాథ్ పాల్గొన్నారు.



# సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా వనగొంది విజయలక్ష్మి

### శుభాకాంక్షలు తెలిపిన తిమ్మంచర్ల ఎఫ్.సి.ఐ గోదాము హమాలీలు



**అనంతపురం జూలై 7 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా తనను నియమించినట్లు గుంతకల్లు పట్టణానికి చెందిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలువనగొంది విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీలో తన కృషిని గుర్తించి, ఈ నామినేటెడ్ పోస్టు అప్పగించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, జాతీయ సంఘటనా మంత్రి బీ.ఎల్. సంతోష్, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్, అలాగే తనకు సహకరించిన జాతీయ నాయకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి , కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులకు, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్, మహిళా నాయకులకు, అనంత పురం బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జిల్లా ఇన్చార్జి, జిల్లాలో ఉండే రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అందరికీ, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తనకు సహకరించిన జిల్లా, పట్టణ నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు..** ఎన్.డి.ఎ. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎం.పి. అంబికా లక్ష్మీనారాయణ, ఎం.ఎల్.ఎ. గుమ్మనూరు జయరాం, జనసేన పార్టీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అలాగే బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీల రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**పదవికి న్యాయం చేస్తా..** తనపై ఉంచిన నమ్మకానికి పూర్తి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా వన గొంది విజయలక్ష్మి తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, వాటిని పై అధికారుల దృష్టికి, కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు.

**హమాలీల సన్మానం..** విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు వచ్చిన సందర్భంగా గుంతకల్ తిమ్మంచర్ల ఎఫ్ సి హమాలీలు వనగుంది విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మరియు మహిళలందరూ వచ్చి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

### అమరావతి, పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారు

### చిగిచెర్లలో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



**ధర్మవరం జులై 07 మనం న్యూస్ :** రాష్ట్రంలో రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి పనులు చూస్తారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో సోమవారం సుపరిపాలనతొలిఅడుగుకార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులునాగేంద్రతోకలిసిపరిటాల శ్రీరామ్ ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద శ్రీరామ్ కు మంచి స్పందన కనిపించింది. ప్రస్తుతం అమలవుతున్న పథకాల్లో దాదాపు అన్నీ అందుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ రు.15 వేలచొప్పునఆర్థికసాయం అందిందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొందరు రేషన్ కార్డులు లేకపోవడం వలన సంక్షేమ పథకాలు తమకు అందడం లేదన్నారు. వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. తాముచేసింది చెప్పుకోవడానికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని, ఇంకా చేయాల్సిన వాటి గురించి చెబుతూనే.. సమస్యలపరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని.. దీని వలన రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కు పోయిందన్నారు. కానీ ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇప్పటికే పోలవరం పూర్తి చేసేందుకు వేగంగా పనులు జరుగు తున్నాయన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధానిలేకుండాచేశారని.. ఈ ఏడాది కాలంలోనే అమరావతి నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంతో పాటు రాష్ట్రాభివృద్ధిని ప్రజలు చూస్తారని శ్రీరామ్ అన్నారు.

# ఏడాది కూటమి పాలనపై ఎటు చూసినా హర్షాతిరేకాలు

### అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం జులై 07 మనం న్యూస్ ప్రతినిధి:** తమ ఏడాది తెలుగుదేశం కూటమి పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. నగరంలోని 19వ డివిజన్ సాయినగర్ లో సోమవారం జరిగినసుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలోపెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారుఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. కాగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పలు సమస్యలపై విజ్ఞప్తులు వచ్చాయి. ముఖ్యంగామరువవంకతో ఇబ్బందులు పడుతున్నామని సూర్యనగర్ వాసులు అన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి త్వరలోనే నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ తాము నెరవేర్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పై ప్రజల్లో పూర్తి స్థాయిలో సంతృప్తి ఉందన్నారు. నాలుగేళ్లలో ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మారుస్తామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు



# హళ్ళికెర,రామనపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అగళి,జులై 07 మనంన్యూస్** : మండలం పరిధిలోని హళ్ళికెర,రామనపల్లి, పంచాయతీలలో సీనియర్ నాయకులు గురునాథ్ డీలర్ డాక్టర్ శ్రీనివాసాచార్ ఆధ్వర్యంలోసోమవారంఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఆదేశాల మేరకు పాటు తెలుగుదేశంపార్టీనాయకులుకార్యకర్తలుఇంటింటికివెళ్లికరపత్రాలను అందజేసి ప్రభుత్వంఅమలుచేసినసంక్షేమపథకాలనువివరించడం జరిగింది, కార్యక్రమం లో నాయకులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ లు జగదీష్, రఘు, రంగనాథ్, భూత్ ఇన్చార్జిలు శ్రీకాంత్ రామచంద్ర శ్రీధర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేకు అధికారులు గైర్హాజరు

### 11:00గంటలైన ఖాకీ కుర్చీలే దర్శనం



**శెట్టూరు జులై 07 మనంన్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే గ్రీవెన్స్ డే కు11:00గంటలైన కేవలం రెవెన్యూ, విద్యాశాఖ, మండల పరిషత్ ,ఈముగ్గురు మాత్రమే హాజరయ్యారు.మిగిలిన అధికారులు ప్రతి గ్రీవెన్స్ డే కు షరా మాములే అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండలప్రజలు చర్చించు కొంటున్నారు..ఇలాగైతే ప్రజల సమస్యలు తీరేదెలా అన్నట్టుపలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఈశ్వరమ్మ, ఈవోఆర్డీ రఘురామరావ్, యంఈఓ.శ్రీధర్ పాల్గొన్నారు.

# సుపరిపాలన చంద్రబాబునాయుడుతోనే సాధ్యం



**చిలమత్తూరు, జులై 7, మనంన్యూస్:** రాష్ట్రంలో మంచి పాలన సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ మండల కన్వీనర్ ఎగివింటి శ్రీనివాసులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశ్వర్థప్ప, రామాంజనేయులు, చంద్రమోహన్, గౌస్ బాషా, జమీర్ బాషా, గొల్ల నాగరాజు,పరిటాల వెంకటేష్, ప్రవీణ్, మంజునాథ్, కృష్ణమూర్తి వెంకటేష్ పాల్గొన్నారు.

# మొహరం వేడుకలలో పాల్గొన్న మాజీ సింగల్ విండో



**పెనుకొండ జులై 7 మనంన్యూస్ :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న మొహరం వేడుకలలో ఇస్లాపురం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి చక్కెర చదివింపులు చేయించి, కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో మేళ తాళాలతో,డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగిస్తున్న పీర్ల వెంబడి ఆయన తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ఐటి పోరం సభ్యులు ముకుంద రెడ్డి,ప్రణయ్ రెడ్డి, లోకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అగళి మండలంలో పండుగ వాతావరణం

- సుపరిపాలన..తొలిఅడుగు కార్యక్రమం - అడుగడుగునా నీరాజనం పలుకుతున్న ప్రజలు - ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- స్వచ్ఛందంగా పాల్గొంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు - ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు





**అగళి,జూలై07 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలన–తొలిఅడుగు కార్యక్రమం అగళి మండలం లో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. మడకశిర శాసనసభ్యులు,టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని చెబుతూ కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మాజీ శాసనసభ్యులు గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలతో కలిసి సుపరిపాలన–తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని కెంకెర, యు టి హళ్ళి, పి.బ్యాడిగెర, హెచ్.డి.హళ్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు.ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ పాలన సాగుతోందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజలు కూడా అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలను ఉన్న వాటిని తెలుసుకుని,వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సుపరిపాలన – తొలిఅడుగు కార్యక్రమం లో ప్రజలు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే అడుగులో అడుగులు వేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జెడ్పిటిసి ఉమేష్ మండల కన్వీనర్ మధూడి తిప్పేస్వామి, మాజీ మండల కన్వీనర్ కుమారస్వామి, మండల క్లస్టర్ కన్వీనర్ శివకుమార్, కోకన్వీనర్ కమ్మరి శివన్న,ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకెంచు యాదవ్,సీనియర్ నాయకులు టీపుడి రాజన్న,వన్నేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్,ఉపాధ్యక్షుడు నరేష్(బుజ్జి) ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూతరాజు,మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు, మాజీ ఎంపీపీలు నరసింహప్ప, బసవరాజు,మల్లేష్,యువ నాయకులు మంజుచరణ్, మంజునాథ్,భూతరాజు, గ్రామ పెద్దలు,సంబంధిత పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పణికుమార్,విఆర్ఓ కుమారి, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు కార్యకర్తలు టిడిపి శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా పీటీఎమ్‌ను విజయవంతం చేద్దాం

- మండల ఉపాధ్యాయ సంఘాల సభ్యులు - ఏకగ్రీవంగా నూతన జేఏసీ ఎంపిక



**చిలమత్తూరు, జులై 7, మనం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో ఈ నెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు తీర్మానించారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఈ మేరకు తీర్మానించి, పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ మీటింగ్స్ ద్వారా పాఠశాలల అభివృద్ధికి బాటలు వేయచ్చని అన్నారు. ప్రతి పాఠశాలలోనూ, ప్రతి టీచర్ ప్రభుత్వ లక్ష్యం విజయవంతం చేయడానికి కృషి చేయాలని తీర్మానించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో మండల నూతన జేఏసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా అలీముల్లా, అధ్యక్షుడిగా వి.రవికుమార్, ప్రధానకార్యదర్శిగా వి.సుందర్ రాజు, ట్రెజరర్‌గా వి.శ్రీనివాసులు, ఆడిటర్‌గాకె.గోపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షు రాలుగా పద్మావతి, మహిళా ఉపాధ్యక్షురాలుగా జె.శశికళ, కార్యవర్గ సభ్యులుగా ఎన్. సంజప్ప, సుబ్రమణ్యం, పి.శ్రీనివాసులు,లక్ష్మీపతి,చంద్ర మౌళి, పి.నాగరాజు, పి.పాపిరెడ్డి, అతావుల్లా, కె.నరసింహప్ప, విశ్వనాథ్ రెడ్డిలు నియమితులయ్యారు

# ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే చంద్రబాబు లక్ష్యం

- ఎమ్మెల్యే కందికుంట ఎంపీ బికే పార్థసారథి - సుపరిపాలనకు మంచి రెస్పాన్స్.. మార్పు కనిపిస్తుంది అంటున్న ప్రజలు



**కదిరి జులై 7 మనంన్యూస్:** ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులక్ష్యమనికదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్. హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు ఎమ్మెల్యే ఎంపీ కలిసి నియోజవర్గంలోని గాండ్లపెంట మండలం కేంద్రంలో వారు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రజల బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో ఇంటింటికి వెళ్లి సంవత్సర పాలనలో ప్రభుత్వం అందించినసంక్షేమఫలాలనుప్రజలకు వివరించారు.ఈసందర్భంగా కందికుంట బీకే పార్థసారథి మాట్లాడుతూటీడీపీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం గడుస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ప్రభుత్వంపై సానుకూల వాతావరణం నెలకొంది. ప్రజలు చెబుతున్న మాట ఒక్కటే.. ఈసారి పరిస్థితి భిన్నంగా కనిపిస్తుందని అని ప్రజలే చెబుతున్నారు. అని అన్నారు.జూలై 2 నుంచి ప్రారంభమైన "సుపరిపాలనలో తొలి అడుగు" అనే కార్యక్రమంలో భాగంగా మాకు మంత్రులు, శాసన సభ్యులు ప్రజల మధ్యకు వచ్చి నేరుగా మాట్లాడుతున్నారు. ప్రతి నియోజకవర్గాన్ని సందర్శించి ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించడమే ఈ ఉద్యమ లక్ష్యం. వారికి చేతిలో చిన్న బుక్‌లెట్‌లు ఉండగా, అందులో మొదటి ఏడాదిలో తీసుకున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ఉన్నాయి. ఇది కేవలం రాజకీయ ప్రచారంగా కాకుండా, ప్రజలతో ప్రత్యక్షంగా అనుసంధానం వారి బాగోగులు తెలుసుకొని అవకాశంగా మంత్రులకు ఎంపీలకుఎమ్మెల్యేలకుమారిందిఅని అన్నారు. ప్రజల స్పందన చూస్తే ఆశాజనకంగా ఉంది. గ్రామస్థులుకొన్నిముఖ్యమైనమార్పులను స్వయంగా గుర్తిస్తున్నారు. సంవత్సర పాలల్లోనే అభివృద్ధి జరిగిందని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం గణనీయమైన పురోగతిని సాధించిందని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అంటున్నారు. పెద్ద రహదారులే కాకుండా చిన్న రహదారులు, కాలనీలకు వెళ్లే మార్గాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన తొలి మూడు నెలల్లోనే గ్రామాల్లో ఎనర్జీస్ పథకం కింద సిసి రోడ్లు వేసి ప్రజల్లో అభివృద్ధి అంటే ఏంటో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసి చూపించారు.ఇక సంక్షేమ పథకాల విషయానికొస్తే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇంటింటికీ చేరుతున్నాయన్న నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. తల్లులకు ఆర్థికంగా ఊతమిచ్చే పథకాలు, పిల్లల పేరుతో నేరుగా ఇచ్చే సాయం వంటి పథకాలు వారి కుటుంబ జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తున్నాయి. వీటిలో "తల్లికి వందనం"వంటి పథకాలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ చైర్మన్ దిల్షా దునిస . బహుద్దీన్ . కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం జూలై 7 మనంన్యూస్:** పేదరికంలేని నవసమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమనీ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఆయన తనయుడు, యువ నేత కాలవ భరత్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వంలోని కుటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నా తమకు అందలేదని కొందరు అసహాయత వ్యక్తపరిచారు. అందుకు కారణాలపై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన వారికి సమస్యను వివరించటంతో పాటు వీలైనంత త్వరగా లబ్ధి చేకూరేల చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు,మల్లెశప్ప, సోము, విజయ కుమార్, కాటా వెంకటేశులు, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువరైతు మృతి



**కూడేరు జూలై 7 (మనం న్యూస్):** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామానికి చెందిన రైతు కటిక గురు స్వామిరావు వయసు 55 సంవత్స రాలు అప్పుల బాధ బాధలు ఎక్కువ కావడంతో దిక్కుతోచని స్థితిలో తోటలోకి వెళ్లి సోమవారం ఉదయం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. మరణించిన గురు స్వామికి సుమారుగా 11 ఎకరాలు భూమి వుంది అని గత నాలుగు సంవత్సరాల నుంచి తన తోటలో నాలుగు బోర్లు వేశాడని. వేరుశనగ టమోటా,వరి పండించేవాడని , పెట్టుబడి కోసం చేసిన అప్పులు ఆరు లక్షల దాకా ఉన్నాయని. వడ్డీకి తెచ్చిన అప్పులు తీర్చలేక సతమతంఅవుతూ ఉండేవాడని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు పోలీస్ కంప్లైంట్లో పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వరకు తోటలో పొలం పనులు చేయడం జరిగిందని. సోమవారం ఉదయం తోటలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని మరణించడంతో కుటుంబ పెద్దదిక్కుని కోల్పోవడం జరిగిందని కన్నీరు మున్నీరుతో బోరుమని ఏడవ సాగారు మృతుడికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఓబులేసు స్వామి పూజా కార్యక్రమం

**అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి**

**చెన్నేకొత్తపల్లి జూన్ 7 మనంన్యూస్:** మండల కేంద్రము నందు తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని నిర్వహించే లక్ష్మీ ఓబులేసు స్వామి పూజా కార్యక్రమంలో భాగంగా ఓబులేసు స్వామి, కొండ కింద నరసింహ స్వామి,తలారివారినర్సింహస్వామి మొదలగు దేవతలు ప్రత్యేక పుష్పాలంకరణ చేసినపల్లకిలలో రాత్రి అంతా ఊరేగించిన అనంతరం గంగపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చిన్నన్న తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జ్ ఎల్ నారాయణ చౌదరి ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీసభ్యులుశాలువాకప్పి,పులహారంవేసి ఆలయంలోకి స్వాగతం పలికారు. ఎల్ నారాయణ చౌదరి అన్నప్రసాద వితరణ కోసం దేవస్థానం కమిటీ సభ్యులకు నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలునరసింహస్వామిఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# 8న అమరాపురంలో ఉద్యానవన ప్లాంటేషన్ పనులు ప్రారంబానికి శ్రీకారం

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు – ఎంపీడీఓ రామారావు**



**అమరాపురం,జులై 07,మనంన్యూస్:** ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవన(హార్టికల్చర్ శాఖ ద్వారా రైతులకు పండ్ల తోటలు పెంపకం పనులు ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ డి.రామారావు తెలి పారు.సోమవారం తన కార్యాలయంలో విలేకరుల తో అయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని దరఖాస్తు చేసుకున్న రైతులకు హార్టికల్ చర్ కింద పండ్ల తోటలు పెంపకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.దీనిలో భాగంగానే 8న బుధవారం మండలంలోని పంచా యతీ కేంద్రమైనహలుకురుగ్రామంరైతు ఎస్.హేమంత రాజు పొలంలో పండ్ల తోటలు పెంపకంనకు పనులు ప్రారంభించనున్నట్లు అయన వెల్లడిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొంటారన్నారు.కావున మం డలంలోని ప్రజాప్రతినిధులు, గ్రామకార్యదర్శులు ,గ్రామైఖ్యసంఘాలనాయకులు,సభ్యులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది,సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపిఓ శివన్న టిఏ,ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు, చట్టాల గురించి అవగాహన పెంపొందించు కోవాలి

**కక్కలపల్లి సచివాలయంలో గ్రామసభ**



**అనంతపురం జులై 07 మనంన్యూస్ :** ప్రభుత్వ పథకాలు, చట్టాల గురించి ప్రజలుఅవగాహన పెంపొందించు కోవాలనిప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులుకోరారు.ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం రూరల్ మండలంకక్కలపల్లిమూడవనెంబర్‌సచివాలయంలో గ్రామసభ జరిగింది.జిల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివుడు, రూరల్‌మండలకార్యదర్శిసదాశివ,సభ్యులువెంకట్రాముడు, రామాంజనేయులు పాల్గొనిప్రభుత్వపథకాలు, చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల

**శెట్టూరు జులై 7 మనంన్యూస్ :** నట్టల నివారణ మందుతో ముగజీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పశు వైద్యులు డాక్టర్ ప్రసాద్ ఏడి నాగలింగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మూగ జీవులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో3150గొర్రెలకు టీడీపీ నాయకులుసర్పంచ్ ఉరాల కుమార్ గురుప్రసాద్ నాగేష్ యాదవ్ రషీద్ ఖాన్ బీజేపీ నాగేష్,ల చేతుల మీదుగానట్టలనివారణమందును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఈ మందు ద్వారా మరణాలు తగ్గి జీవాల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు కావున ఈ అవకాశాన్ని ప్రతి గొర్రె మేకల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# చేనేత సమస్యలు పరిష్కరిస్తాం

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**అనంతపురం. జులై 07**
**మనం న్యూస్ ప్రతినిధి :**

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే వై. సత్య కుమార్ యాదవ్ అన్నారు. సోమవారంరాష్ట్ర చేనేత నాయకుడు గిర్రాజు నగేష్ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను అమరావతిలో కలసి ఆయనకు చేనేత సమస్యలు విన్నవించారు.ముఖ్యంగా పట్టు చేనేత పరిశ్రమల కు ప్రసిద్ధి గాంచిన ధర్మవరంలో పట్టు, చేనేత పరిశ్రమలను అవలంభిస్తున్న వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కనుక వారి సమస్యలను పరిష్కరించాలని గిర్రాజు నగేష్ రాష్ట్ర మంత్రిసత్యకుమార్‌యాదవ్ ను కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ త్వరలో ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించి పట్టు, చేనేతకార్మికుల సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. అంతేకాక నియోజక వర్గంలో పాదయాత్ర నిర్వ హిస్తామన్నారు.ఈపాదయాత్రలోధర్మవరం ప్రజల సమస్యలుతెలుసుకొనిపరిష్కారం చేస్తామ న్నారు. ముఖ్యంగా చేనేత పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. తన నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటారని మంత్రి హామీఇచ్చారు.తమకూటమి ప్రభుత్వం రాష్ట్రాభి వృద్ధియేధ్యేయంగాపరిపాలనచేస్తోంద న్నారు. ఏడా దిపాలనప్రగతికి నాందీ పలుకు తోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరం పట్టు,చేనేతపరిశ్రమలుమరింతప్రగతి సాదిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# 10న మడకశిరలో జరిగే గురుపౌర్ణమి వేడుకలను జయప్రదం చేయండి

**– బాబా దేవాలయం పౌండర్ చంద్రశేఖర్ రెడ్డి**



**మడకశిర,జులై 07,మనంన్యూస్:** ఇదేనెల 10న గురువారం మడకశిర పట్టణంలో శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయం వ్యవస్థాపకులు,మాజీ డిఎస్పీ ఓ.చంద్రశేఖర్ రెడ్డి తిలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 9న బుధవారం ఉదయం డాక్టర్ శ్రీ రంగా శ్రీనివాస్ కంటి వైద్యులు మడక శిర,వారిచే శ్రీ సత్యసాయి వ్రాతములు నిర్వహిం చడం జరుగుతుందన్నారు.మధ్యాహ్నం 12గంట లకు మధ్యాహ్న హారతి,అన్న ప్రసాద విని యోగం ఉంటుందన్నారు.మధ్యాహ్నం 1గంటలు నుంచి బంగారు పల్లకిలో మంగళవాయిదాలతో,మేళా తాళాలతో,బాజా భజంత్రిలతో మడకశిర మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భజన బృందలు వారిచే ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి అనే ఏకనామ సంకీర్తనముతో, సాంస్కృతిక కార్యక్రమాలతో బాబావారి ఊరేగింపు పట్టణ పుర వీదులలో అంగరంగా వైభవంగా కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుంద న్నారు. 10న గురువారం గురుపౌర్ణమి సందర్బంగా ఉదయం 5గంటలకు కాగడాహారతి, 6-30 గంటలకు మంగళ స్నానం,7-30 గంటలకు పంచామృతభిషేకం,పుష్ప అలంకరణ,8 గంటలకు డాక్టర్ శ్రీ రంగా శ్రీనివాస్ వారిచే సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతం,9గంటలకు స్వామి వారి ఉత్సవమూర్తిని భక్తుల స్వహస్తులచే పాలాభిషేకం, బంగారు పూలతో అభిషేకం.10గంటలకు ఇస్కాన్ బెంగళూరు వారిచే భజన తత్సంగం మధ్యాహ్నం 12గంటలకు మధ్యాహ్న హారతి,అన్న ప్రసాద వినియోగం.సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి.రాత్రి 7గంటలకు జ్ఞానసంగమ ఎస్ ఆర్ కే,బెంగళూరు వారు అందించే వినోదంతో జ్ఞానోదయం కార్యక్రమం.రాత్రి 9గంటలకు షేజ్ హారతి,పవళింపు సేవా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించనున్నట్లు అయన వివరించారు.కావున యావన్మ%శీ%ది భక్తులు హాజరై బాబా కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయం వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

# సమాజంలో అన్ని వర్గాల వారికి చదువు అందించిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

– భారత తొలి ఉద్యమ స్ఫూర్తి ప్రదాత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి – ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు



**మడకశిర,జులై 07,మనంన్యూస్:** సమాజంలో అన్ని వర్గాలవారికి చదువు అందించిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలె నని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కాలేజీ క్యాంపస్ ను సోమవారం ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.హాస్టల్విద్యార్థులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఇంకా ఏమైనాఅవసరాలుఉన్నాయాలేదాఅనే విషయాలను ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూమహాత్మా జ్యోతిబాపూలే చేసిన పోరాటాల ఫలితంగానే నేడు మన దేశంలో మహిళలు పెద్దపెద్ద స్థానాల్లో నిలిచారన్నారు. విద్య అనేది కేవలం ఒక్క వర్గానికి మాత్రమే కాదని అన్ని వర్గాలకు అందాలని కోరుకున్న మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలేనన్నారు. అన్ని వర్గాలకు విద్య, జ్ఞానం అందాలని ఆనాడు మహాత్మా జ్యోతిరావు బాపూలే చేసిన ఉద్యమాలు నేటి భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. నేడు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ఏవీ ఆనాడు మహాత్మ జ్యోతిబాపూలేకు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారికి అందలేదన్న విషయాన్ని అయన గుర్తు చేసారు. ఆనాడు ఒకవేళ ఇన్ని సదుపాయాలు అంది ఉంటే, వాళ్లు ప్రపంచస్థాయిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేవారన్నారు.కానీ వారికి ఏ సదుపాయాలు లేకున్నా ప్రపంచ మేధావులుగా, ఉద్యమ స్ఫూర్తిప్రదాతలుగా నిలిచారంటే వారిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భావితరాలు సైతం ఈ మహనీయుల చరిత్ర తెలుసుకుని, స్ఫూర్తిని పొంది వారి లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గురుకులాలకు, విద్యాలయాలకువారిపేర్లనుపెట్టడం జరిగిందన్నారు. ఈ విషయాలను ప్రతి విద్యార్థి తప్పకుండా గ్రహించాలన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని రాజు కాంక్షించారు. విద్యార్థులకు వసతి గృహంలో ఉండేందుకు అవసరమైన సామగ్రితో పాటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేసారు. ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 10 మంది గంజాయి ముఠా అరెస్టు

1709 కిలోల గంజాయి స్వాధీనం – 7సెల్ ఫోన్లు సీజ్

**అనంతపురం జులై 07 మనం న్యూస్ ప్రతినిధి :** కర్నాటక రాష్ట్రం నుండీ అక్రమంగా గంజాయి తరలించి రాయదుర్గం ప్రాంతంలో విక్రయిస్తున్న ముఠాను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి 1709 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆదేశాలతో రాయదుర్గం సి.ఐ బృందం వారు పది మంది గంజాయి ముఠానుఅరెస్టు చేశారు.కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామానికి చెందిన బోయ నరేష్(24), కోత్తురు గ్రామానికి చెందినకొడపల్లి రామాంజి నేయులు అలియాస్ డేలార్ రామాంజి నేయులు, చెన్నంపల్లికి చెందినఎరుకల మారెన్న, ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన మాదిగుబ్బ చిటమారప్ప, అనంతపురం రూరల్ మండలం పూలకుంటకు చెందినకంటగాని వెంకట రాముడు,అనంతపురం చంద్రబాబు కొట్టాలకు చెందిన దంపట్ల జీవన్ కుమార్, రుద్రంపేటకు చెందినబండి ఉదయ్ కిరణ్ అలియాస్ బన్నీ,గార్లదిన్నె మండలం పాతకల్లుకు చెందిన అంచెల రసూల్ ఖాన్,ఎన్. టి. కాలనికి చెందిన ఇమామ్ సాబ్,రాణి నగర్ కు చెందిన షేక్ అన్వర్ బాషాలను సోమవారం కణేకల్ రైల్వే వంతెన వద్ద అరెస్టు చేశారు.ముఠా నేపథ్యం....జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వీరంతా ముఠాగా ఏర్పడి సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి విక్రయం జోలికెళ్లారు. కర్నాటకలోని బళ్లారి నుండీ అక్రమంగా తీసుకోచ్చి రాయదుర్గం, కళ్యాణదుర్గం, తదితర ఏరియాలలో విక్రయించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. బళ్లారిలోని రైల్వే స్టేషన్, బస్టాండు ప్రాంతాలలో ఉన్న సాధువులు దగ్గర కిలో రు.25 వేలు ప్రకారం కొనుగోలు చేసి అక్కడి నుండీ రైళ్లలో జిల్లాలోకి తీసుకొస్తున్నారు. ఇక్కడికొచ్చాక చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చుకుని ఒక్కో ప్యాకెట్ రూ. 800 ప్రకారం విక్రయిస్తున్నారు. వచ్చిన సొమ్మును వాటాలుగా పంచుకుంటున్నారు. గంజాయిపై ప్రత్యేక నిఘా :ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న గంజాయిపై రాయదుర్గం పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు రాయదుర్గం సి.ఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా వేశారు. కనేకల్ రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాలు, బయలు ప్రదేశాలు తనిఖీలు చేస్తుండగా రైల్వే బ్రిడ్జి వద్ద 1.709 గ్రాముల గంజాయి తరలిస్తున్న ఈ 10 మంది ముఠాను అరెస్టు చేశారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి నివేశ స్థలం ఇల్లు మంజూరు చేయాలి

– శ్మశాన వాటిక సమస్యలు సైతం తక్షణమే పరిష్కరించాలి – తహసీల్దార్లు హౌసింగ్ అధికారులతో సమావేశం – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,జులై 07,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో ఇల్లులేని ప్రతి పేదవారిని గుర్తించడంతో పాటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం పట్టా మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్రాజుతెలిపారు.మడకశిరపట్టణంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లతో కలసి ఎమ్మెల్యే నియోజక వర్గంలోని తహసీల్దార్లు, మండల సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది,హౌ సింగ్ అధికారులు,ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూమడకశిరని యోజకవర్గంలో ఏ ఒక్కరూ కూడా సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేకుండా ఉండకూడదన్నారు. సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేని వారిని అధికారులు గుర్తించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత స్థలం,ఇల్లుఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అయన ఆదేశించారు.అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో కొన్ని వర్గాలకు శ్మశానవాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమస్యలను సైతం గుర్తించాలని, శ్మశానవాటిక సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అయన పలు సూచనలు సలహాలు నిచ్చారు. గ్రామస్థాయి, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పేదవారికి ఉచితంగా నాణ్యమైన సేవలు అందించాలనిఅయన కోరారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, వాటిని సామరస్యంగా పరిష్కరించాలని, అవసరమైన సహాయసహకారాలు అందించాలనిఅయనసూచించారు.ఈ కార్యక్రమంలో 5మండలాలకు చెందిన తహసీల్దార్లు,హౌసింగ్ అధికారులు,ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించండి

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు విన్నవించిన తొగట వీర క్షత్రియ సంఘం నేత శ్రీలత మధు



**ధర్మవరం జులై 07మనంన్యూస్ :** ధర్మవరంలో పట్టు చేనేత సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర తొగట వీర క్షత్రియ మహిళా సంఘం అధ్యక్షురాలు సురువు శ్రీలత మధు దంపతులు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను కోరారు.సోమవారం వారు కదిరి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. చేనేతలకు ప్రభుత్వ సాయం,తొగటవీరక్షత్రియులుఎదుర్కొంటున్న సమస్యలు, వారికి ఉపాధికల్పన గురించి ఆయనతో చర్చించారు. వీటిపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సానుకూలంగా స్పందించారు.సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గట్టు గంగాధర్, పోలా గంగాధర్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పి. చంద్రకళ హరిలు పాల్గొన్నారు.

# 8న మడకశిరలో జరిగే వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

– వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు బోయ సతీష్ కుమార్



**మడకశిర,జులై 07,మనంన్యూస్:** ఇదే నెల 8న బుధవారం మడకశిర పట్టణంలో నిర్వహించనున్న దివంగత మహానేత,అపార భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను జయప్రదం చేయాల్సిందిగా వై ఎస్ ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు బోయ సతీష్ కుమార్ తెలిపారు.సోమవారం విలేకరులతో అయన మాట్లాడుతూ బుధవారం పట్టణం లోని వైయస్సార్ సర్కిల్ నందు 9:00గంటలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంనకు పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టడం జరుగుతు ందన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నట్లు అయన తెలిపారు.కావున మడకశిర పట్టణంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్లు,కౌన్సిలర్లు సచివాలయ జెసి ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, నాయకులు కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా పట్టణ అధ్యక్షులు బోయ సతీష్ కుమార్ కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన దేశం నేత మహేష్ చౌదరి

**ధర్మవరం జూలై 07 మనంన్యూస్ :** ధర్మవరం నియోజక వర్గం పరిధిలోని ముదిగుబ్బ మండలానికి చెందిన తుమ్మల పద్మావతమ్మకి టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో రు.58 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం పట్టణటిడిపికార్యాలయంలోనియోజకవర్గక్లస్టర్ఇంచార్జ్మహేష్ చౌదరిఅందజేశారు.ఈసందర్భంగాచెక్కులుఅందుకున్నలబ్ధిదారు మాట్లాడు తూ, వైద్యం కోసం తాము ఖర్చు చేసుకున్న డబ్బును సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి తమకు అందించడంఆనంద దాయకమన్నారు. మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంజూరు చేయించిన పరిటాల శ్రీరామ్ కు ఈ సందర్భంగా లబ్ధిదారు పద్మావతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

